క్లుప్తంగా

అభయాంజనేయుడికి ప్రత్యేక పూజలు


అభయాంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

గజపతినగరం: పురిటిపెంట గ్రామం, మండల వారి కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయంలో అర్చకులు రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెక్టార్ ఆఫీసర్ నాగమణి

గజపతినగరం: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పోలింగ్ స్టేషన్ల సెక్టార్ ఆఫీసర్ పి.నాగమణి మంగళవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో గదులు, విద్యుత్, తాగునీరు, ఫర్నీచర్, మరుగుదొడ్లు, తదితర సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ త్వరలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. పురిటిపెంట సచివాలయం-2 మహిళా పోలీస్ టి. దేవి, బాలుర హైస్కూల్ హెచ్ఎం ఎం.వెంకటేశ్వరరావు, బీఎల్ఓ ఈశ్వరరావు తదితరులు ఆమె వెంట ఉన్నారు.

ఈవీఎంలపై అవగాహన


ఆతవలో అవగాహన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు

వేపాడ: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్లకు ఈవీఎం ద్వారా ఓటు వేయడంపై బీఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది అవగాహన కల్పి స్తున్నారు. అందులో భాగంగానే మండలంలోని ఆతవ 87,88 పోలింగ్ బూత్లు, గుడివాడ 83 బూత్ల పరిధిలో ఓటర్లకు మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు పరిశీలించారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి


నరవలో పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్యులు

గంట్యాడ: పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా తప్పని సరిగా ఆ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు సంవర్ధకశాఖ ఏడీ రెడ్డి కృష్ణ అన్నారు. మండలంలోని నరవ గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఈనెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పశు వైద్యులు సత్యనారాయణ, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

5న బొండపల్లిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

బొండపల్లి: 'జగనన్న ఆరోగ్య సురక్ష' రెండో విడతలో భాగంగా స్థానిక సచివాలయం-1 పరిధిలో ఈనెల 5వ తేదీన వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయం పరిధిలోని ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యాసామగ్రి పంపిణీ


విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ముత్యాలనాయుడు

గంట్యాడ: కొండతామరపల్లి గ్రామంలోని పుస్తక పంపిణీ కేంద్రం ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థు లకు సర్పంచ్ కోడెల ముత్యాలనాయుడు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ మార్పు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

- జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ప్రారంభం
- ఉచితంగా ఖరీదైన వైద్యం, మందులు- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు,ఎమ్మెల్యేలు కడుబండి, అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ రఘురాజు


గుర్ల: ఆనందపురంలో వృద్ధురాలికి కళ్లద్దాలు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు


గంట్యాడ: రామవరంలో వైద్యశిబిరానికి వచ్చిన మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


మెంటాడ(గజపతినగరం రూరల్): ముచ్చర్లలో వైద్యశిబిరాన్ని సందర్శిస్తున్న జెడ్పీటీసీ తవుడు


జామి: చింతాడలో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై వైద్యసిబ్బందిని ఆరా తీస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

గుర్ల/కొత్తవలస/గంట్యాడ/జామి: పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా భరోసా కల్పిస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీని వాసరావు, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. గుర్ల మండలంలోని ఆనందపురంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, కొత్తవలస మండలంలోని గొల్లలపాలెం గ్రామంలో వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే కడుబండి, గంట్యాడ మండలంలోని రామవరంలో వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అప్పల నరసయ్య, జామి మండలంలోని చింతాడలో వైద్యశిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రారంభించారు. శిబిరంలో ప్రజలకు వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందపురంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు గ్రామాల్లోనే ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేస్తున్నామని చెప్పారు. గొల్లలపాలెంలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ఆరో గ్యమే మహాభాగ్యమని పెద్దలు చెప్పిన విధంగా పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రామవరంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజారోగ్యమే ధ్యేయంగా, గ్రామాల్లోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందించే లా సీఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకునేందుకు వ్యయ పరిమితి ఇది వరకు రూ.5 లక్షలు ఉండేదని, దాన్ని రూ.25 లక్షలకు పెంచారన్నారు. వైద్యరంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వస తులను మెరుగుపరిచామని చెప్పారు. ఆనంద పురంలో నిర్వహించిన కార్యక్రమంలో గుర్ల జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, వైఎస్సా ర్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, గుర్ల మండల వైఎస్సార్‌సీ పీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, నాయకుడు బెల్లాన బంగారు నాయుడు, వైద్యాధి కారి చెన్నయ్య, ఈఓపీఆర్డీ గాయత్రి, గొల్లలపాలెంలో కొత్తవలస జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, వైద్యాధికారులు గోపాలకృష్ణ, సింహాద్రినాయుడు, రామవరంలో గంట్యాడ ఎంపీపీ పీరుబండి హైమావతి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, సీనియర్ నాయకుడు ఎం.ఎల్.నారాయణమూర్తి రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు లచ్చిరెడ్డి కృష్ణ, జేసీఎస్ కన్వీనర్ రామ సూర్యం, చింతాడలో జామి ఎంపీపీ సబ్బవరపు అరుణ, జామి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, సర్పంచ్ అప్పాన సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


కొత్తవలస: గొల్లలపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వైద్యశిబిరం సందర్శన


వేపాడ: ఆతవలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు

వేపాడ: ఆతవ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2లో భాగంగా ఈఓపీఆర్డీ జి.ఉమా నేతృత్వంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు సందర్శించారు. రోగులకు ఉచితంగా మందుల కిట్లు పంపిణీ చేశారు. శిబిరంలో 355 మందికి వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ధరణి, గైనకాలజిస్టు వరలక్ష్మి, ఆర్థోపెడిక్ పి.వి.ఎస్.మల్లేశ్వరావు, ఆప్తాలమిక్ సీహెచ్ ఈశ్వరరావు రోగులకు వైద్య సేవలందించారు. సర్పంచ్ వేమన నాయుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, నాయకులు ఎస్.ఎస్.నాయుడు, అవతారం, సీహెచ్ఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం

మెంటాడ(గజపతినగరం రూరల్): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు గ్రామాల్లోనే అందుతున్నాయని గజపతినగరం జెడ్పీటీసీ గార తవుడు అన్నారు. మండలం లోని ముచ్చర్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ కిశోర్‌కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయండి

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: మండలంలో వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సూచించారు. ఇటీ వల నియమితులైన మండల వైఎస్సార్‌సీపీ కమిటీ సభ్యులు వేంద్రాం గ్రామంలో మంగళవారం ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీ విజయానికి కలిసికట్టుగా పని చేయాలని, పార్టీ ఎక్కడ బలహీనంగా ఉందో గుర్తించి అక్కడ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను తీసుకోవాలని చెప్పారు.

20 నుంచి మండలస్థాయి పార్టీ సమావేశాలు

ఈనెల 20 నుంచి 22 వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు గృహ సారథులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రెండు నెలలు పూర్తిస్థాయిలో ఎన్నికలే ప్రధాన అంశంగా నాయకులు పని చేయాల్సి ఉందన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అండగా ఉంటారని అన్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాల ద్వారా ఈ నెలలోనే మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయనుందని, ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, పార్టీ జిల్లా నాయకులు ఎం.నారాయణమూర్తిరాజు, ఈదుబిల్లి కృష్ణ, వైస్ ఎంపీపీ గొండేల ఈశ్వరరావు, మీసాల సరోజిని, నాయకులు మహంతి రమణ,మీసాల తులసీరాం, కర్రోతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

లక్కవరపుకోట: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.రూపేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

వసతి గృహ సందర్శన


విద్యార్థులతో మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ అప్పారావు

చీపురుపల్లి: పట్టణంలోని బీసీ సంక్షేమ బాలుర సమీకృత వసతి గృహాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మంగళవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వసతి, భోజన సదుపాయాలు, సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థుల కు పూర్తిస్థాయిలో దుప్పట్లు, పరుపులు అందజేయాలని వసతిగృహ సంక్షేమాధికారి సత్యనారాయణను ఆదేశించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికర భోజనం, రక్షిత తాగునీరు అందేలా చూడాలని వసతి గృహ అధికారులు చూడాలన్నారు. వసతి గృహాల సిబ్బంది అంకిత భావంతో పని చేయాలని సూచించారు.

మండలస్థాయి క్రీడా పోటీలకు మైదానాల ఎంపిక

దత్తిరాజేరు: 'ఆడుదాం-ఆంధ్రా' మండల స్థాయి క్రీడాపోటీల నిర్వహణకు రెండు మైదానాలను ఎంపిక చేశామని ఎంఈఓ వెంకటరావు మంగళవారం తెలిపారు. సచివాలయ స్థాయి క్రీడాపోటీలు ముగిసిన వెంటనే మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్రికెట్ పోటీల నిర్వహణకు వి.కృష్ణాపురం వద్ద ఉన్న ప్రైవేటు లేఅవుట్‌లోని మైదానం, వాలీబాల్ టెన్నికాయిట్ తదితర క్రీడలకు మర డాం ఉన్నత పాఠశాల మైదానాలను ఎంపిక చేశామని స్పష్టం చేశారు.

ఇంటింటికీ అయోధ్య అక్షితల పంపిణీ


చీపురుపల్లిలో ర్యాలీ చేస్తూ అక్షితలు పంపిణీ చేస్తున్న హిందూ పరిషత్ సభ్యులు

చీపురుపల్లి: అయోధ్య రామ జన్మభూమి నుంచి తీసుకువచ్చిన అక్షితలను అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలో అక్షితలతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి అయోధ్య శ్రీరాముని అక్షితలు పంపిణీ చేయనున్నామని చెప్పారు. విశ్వ హిందూ ధర్మ ప్రచారక్‌లు వర్మ, శంకర్, శ్రీను, బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం


బుడతానపల్లిలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య


రామవరంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు.మండలంలోని రామవరంలో గ్రామసచివాలయం, బుడతానపల్లి గ్రామంలో సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం నూతన భవ నాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. అలాగే రామవరంలో 45 మందికి ఇళ్ల పట్టాలు, 15 మందికి డీపట్టాలు పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ పరిపాలనలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను నెలకొల్పి ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు పథకాలు అందుతున్నాయ ని, లంచాలకు తావులేదన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు మెరుగు పరచడంతో పాటు ఆంగ్ల మాధ్యమం, సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశ పెట్టారని చెప్పారు.టీడీపీ హయాంలో మంత్రిగా పనిచేసిన నారాయణ విద్యాసంస్థల అభివృద్ధి కోసం విద్యను వ్యాపారంగా మార్చేశారని, పేద, మధ్య తరగతి విద్యార్థులను చదువుకు దూరం చేశారన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో వివిధ సంక్షేమ పథకాల రూపంలో నియోజకవర్గంలోని ప్రజల ఖాతాల్లో రూ.1,100 కోట్లు జమ చేశామని చెప్పారు. సామాజిక పింఛన్‌ను రూ.3 వేలకు పెంచామని పేర్కొన్నారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, తహసీల్దార్ పి.నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీఓ వై.భవాని,జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రంధి రాము నాయుడు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, బుడతానపల్లి సర్పంచ్ అలమండ వాణి, ఎంపీటీసీ వర్రి అర్జునమ్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎం.నారాయణమూర్తిరాజు, పి.నారాయణమూర్తి, లచ్చిరెడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిదారుల సంఘ సమావేశం


మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామేశ్వరరావు

శృంగవరపుకోట: స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో నియోజకవర్గ కల్లుగీత వృత్తిదారుల సంఘ సమావేశం ఆ సంఘం గౌరవాధ్యక్షుడు పురం అప్పారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అర్హత ఉన్న వారికి కల్లుగీత గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వృత్తిరక్షణకై తాటిచెట్లకు నంబర్లు వేయాలని, మద్యం దుకాణాల్లో కల్లుగీత వృత్తిదారులను నియమించాలని, వృత్తిలో మరణించిన వారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, వికలాంగులైతే రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు డి.అప్పలరాజు, పురం అప్పారావు, మద్ది కృష్ణ, కె.భీముడు, రమణ,పైడిరాజు, కె.అచ్చారావు, డి.దేముడు, కొట్యాడ అప్పారావు తదితరులు ప్రసంగించారు.

రాయితీలను సద్వినియోగించుకోండి


గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అరుణ

జామి: పాడి రైతులకు ప్రభుత్వం రాయితీపై పసుగ్రాస విత్తనాలు, గడ్డి కత్తిరించే యంత్రాలు,దాణా అందజేయడంతో పాటు అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగించుకోవాలని పసుసంవర్ధకశాఖ జేడీ ఏ.విశ్వేశ్వరరావు సూచించారు. మండలంలోని జాగరం గ్రామంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎంపీపీ సబ్బవరపు అరుణతో కలిసి ప్రారంభించారు. జేడీ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య సమాచారంతో కూడిన ఆరోగ్య సురక్ష కార్డులను పాడిరైతులకు అందజేస్తున్నామని చెప్పారు. పశువులకు అత్యవసర వైద్యం అందించాల్సి పశువుల అంబులెన్స్ నంబర్ 1962 సంప్రదించాలని పాడి రైతులకు సూచించారు. పశువైద్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.వి.రమణ,స్థానిక సర్పంచ్ వసి పార్వతి, ఎంపీటీసీ పి.నరసింహనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, జామి, అలమండ, తాండ్రంగి పశువైద్యాధికారులు ఏ.అప్పలనాయుడు, ఎస్.నరేష్‌కుమార్, వి.గీతారాణి పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం


వేపాడ: ఆతవలో క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు


మెంటాడ(గజపతినగరం రూరల్): పాతబగ్గాంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు రామ్‌కుమార్, తదితరులు


చీపురుపల్లిరూరల్(గరివిడి): కాపుశంభాంలో క్రీడాకారులకు క్రీడాపరికరాలు అందజేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీరాములు

వేపాడ: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం 'ఆడుదాం- ఆంధ్రా' పేరిట ఆటల పోటీలు నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఆతవ సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన ఆటల పోటీలను ఆయన పరిశీలించా రు. క్రీడాకారులతో ముచ్చటించిన అనంతరం సరదాగా కబడ్డీ ఆడారు. అలాగే శింగరాయిలో వాలీబాల్ పోటీలను మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, ఎంపీటీసీ టి.వి.రమణ, స్థానిక నాయకులు దుల్ల సన్యాసిరావు, వెంకటరావు ప్రారంభించారు. వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, సర్పంచ్ వేమననాయుడు, ఈఓపీఆర్డీ జి.ఉమ, పంచాయతీ కార్యదర్శి నానిబాబు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

చీపురుపల్లిరూరల్(గరివిడి): క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాపుశంభాం పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు అన్నారు. గరివిడి మండలంలోని కాపుశంభాం సచివాలయం పరిధిలో 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడాపోటీలను మంగళవారం ప్రారంభించారు. క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందజేశారు.

క్రీడాకారులకు గుర్తింపు

మెంటాడ(గజపతినగరం రూరల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీల ద్వారా క్రీడాకారులకు మరింత గుర్తింపు లభిస్తుందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు శీరంరెడ్డి రామ్‌కుమార్ అన్నారు.మండలంలోని పాతబగ్గాం గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.